# కనిపించే దేవత

తెలుగు కళాసమితి న్యూజెర్సీ – రాజ్యలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో బహుమతి పొందిన కథ.

"మా అమ్మాయికి అందం లేదా? చదువు లేదా? ఉద్యోగం లేదా? పోనీ మీరడిగిన కట్నం, కానుకలు ఇవ్వనన్నానా? లోపం ఎక్కడ వుందండీ" ఆవేదన నిండిన మనస్సుతో అడిగారు నారాయణరావుగారు.

"మీరు అడిగినవన్నీ వున్నాయి, నిజమేనండీ.... కానీ..." నీళ్ళు నమిలారు జగదీశ్వరయ్య.

"చెప్పండి... కానీ..." మళ్ళీ అడిగారు నారాయణరావుగారు.

"లోపం... మీ అబ్బాయే.." జగదీశ్వరయ్య చెప్పారు.

అంతే... జగదీశ్వరయ్య జవాబుకు తట్టుకోలేకపోయారు నారాయణరావుగారు. అవును వాడొక మానసిక వికలాంగుడిగా పుట్టడం లోపమే కావచ్చు. అందునా ఒక ఆడపిల్లకు తమ్ముడిగా పుట్టడం మరింత లోపం కావచ్చు. కానీ, ఆ పిల్ల చేసిన పాపం ఏమిటి? అలాంటి తమ్ముడికి అక్క కావడమా? పోనీ తన కొడుకు మాత్రం ఏం చేస్తాడు? తొంభై శాతం మెదడు దెబ్బతిన్న నిస్సహాయుడు వాడు. మాటలు రానివాడు. నిలబడలేడు. నడవలేడు. తనకేం కావాలో చెప్పలేడు. ఆహారం ఆకలిని బట్టి టైముకంత పెట్టాలి. అంతా పడకమీదే. అప్పుడప్పుడు బెడ్‌షీట్స్ మార్చాలి. జబ్బు చేసినా, చీమ, దోమ కుట్టినా... వాడి ఏడుపును బట్టి మనమే వాడి సమస్యను కనుక్కొని పరిష్కారం చెయ్యాలి. ఒక విధంగా చూస్తే వాడిని ఒక కంట చూసుకోవాలి ఎప్పుడూ. కానీ... అంతమాత్రాన వాడివల్ల అక్క పెళ్ళి జరగకూడదా? బాధ పడుతున్న నారాయణరావుగారే మళ్ళీ చెప్పారు. "అబ్బాయి దేముండండీ... వాడు మా వాడు. మాతోనే వుంటాడు, చివరిదాకా. అమ్మాయేగా మీ ఇంటికి వచ్చేది. మీకే భయమూ వద్దు... మావాడు... మా వాడు అంతే" అన్నారు.

"నిజమే సార్.. మీ వాడు మీ వాడే... కానీ రేపు మీ తర్వాత వాడికెవరు దారి చూపిస్తారు? పోనీ మీకు ఇంకా ఇద్దరు ముగ్గురు పిల్లలున్నారా అంటే అదీ లేదాయె. మీ తర్వాత, అబ్బాయిని ఏ వికలాంగుల సంక్షేమ కేంద్రంలో చేర్చినా, వాడి బాగోగులు చూసుకునే బాధ్యత అక్కగా ఆ అమ్మాయి చెయ్యక తప్పదు. మా వాడి ఉద్యోగం బదిలీ అయితే... అప్పుడు సమస్యలు తలెత్తుతాయి. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మంచిది నారాయణరావుగారూ... మీరు మరోలా అనుకోకుండా వేరే సంబంధం చూసుకోండి...." అని నిర్దాక్షిణ్యంగా చెప్పి వెళ్ళిపోయారు జగదీశ్వరయ్య.

కుప్పగా కూలిపోయారు నారాయణరావుగారు. జాలిగా తండ్రిని చూసింది నీరజ. ఎన్నోసార్లు తండ్రితో చెప్పింది నీరజ. "నాన్నా! నాకోసం సంబంధాలు వెతక్కు. అన్నీ వున్న ఆడపిల్లలకే వంకలు పెట్టే రోజుల్లో ఒక మానసిక వికలాంగుడి అక్కగా వుందంటే మరిన్ని వంకలు పెడ్తుందీ సమాజం. నా పెళ్ళి కన్నా నా తమ్ముడే నాకు ముఖ్యం. భర్తకు, అత్తగారు మామగార్లకు పరిచర్యలు చేయడం కన్నా ఒక మానసిక వికలాంగుడికి పరిచర్యలు చేయడంలో లభించే తృప్తి చాలు నాకు. సుఖమైనా, దుఃఖమైనా, మనం తీసుకునే విధానంలో వుంది... నా సుఖం నా తమ్ముడు... మరి సంబంధాలు వెతక్కు" అని.

కానీ, కన్నతండ్రి మనసు అలా కాదు. ఒక బిడ్డ వైకల్యం, మరో బిడ్డ సంతోషానికి అవరోధం కావడం ఆయన భరించలేకపోయారు. ఎలాగైనా కూతురి పెళ్ళి చేసి తన కొడుకుతో చివరిదాకా వుండి అంత్యకాలంలో వాడిని ఏ సంక్షేమ కేంద్రంలోనో చేర్పించేయాలనుకున్నారాయన. కానీ ఆడపిల్ల పెళ్ళి అన్నీ బాగున్నప్పుడే సమస్యగా వున్న రోజుల్లో, ఒక వికలాంగుడికి అక్క అయిన పిల్ల అంటే ఆ సమస్య మరింత పెద్దదైంది.

ఎన్నో సంబంధాలు రావడం... పోవడం జరిగాయి. ఈ తతంగాలు ఆగలేదు, నీరజ ఒప్పుకోకపోయినా రెండు సంవత్సరాలు దొర్లాయి. నారాయణరావుగారు మానసిక క్షోభతో మంచం పట్టి పోయారు. ఆయన కన్నా ముందే భార్య పోయింది.

నీరజ... తమ్ముడు నరేష్ బరువు బాధ్యతలు స్వీకరించింది.

ఒక మానసిక వికలాంగుల సంక్షేమ కేంద్రంలో తమ్ముడితో బాటు తనూ చేరింది. అక్కడే స్పెషల్ ఎడ్యుకేటర్‌గా పనిచేసేది. అటు తమ్ముడితో బాటూ ఆ కేంద్రంలోనే వుంటూ తన తమ్ముడిలాంటి మరికొందరు పిల్లలకు కూడా పరిచర్యలు చేస్తూ మానసిక తృప్తిని పొందేది.

[illegible] కాదు. దానికొక సార్థకత కావాలి. ఒక మంచి గృహిణిగా, లేదా మంచి టీచరుగా, ఇంకా ఎన్నో రకాల ఉద్యోగ, వ్యాపకాల ద్వారా తమ జీవితాన్ని సార్థకం చేసుకుంటారు కొందరు. పరోపకారం చేస్తూ తృప్తిని పొందుతూ





● ఒకతను పరుగెత్తుకుంటూ డాక్టర్ దగ్గరకు వచ్చి 'సార్, మా ఆవిడకు నెప్పులు వస్తున్నాయి. కాన్పు కావడం లేదు. మీరు తొందరగా బయల్దేరాలి సార్" అంటూ ఒకటే తొందర పెట్టసాగాడు.

"[illegible]"

"లేదు సార్! మీరు తొందరగా వచ్చి ఎక్స్‌ప్రెస్ డెలివరీ అయ్యేలా చూడాలి" పోస్ట్‌మాన్ అయిన అతను అన్నాడు. – ఎండి. ఇస్మాయిల్

ఉపద్రష్ట సాయి



జీవితాన్ని సార్థకం చేసుకుంటారు మరి కొందరు. ఒక మంచిని చేసినప్పుడు ఆ మనసు పొందే తృప్తి అమూల్యమైనది. ఆ మనసు అప్పుడు సార్థకత పొందుతుంది. నీరజ కూడా, తను జీవితంలో అందరిలా లేకపోయామనే బాధపడేది కాదు. తన జీవితం ఒక ఉత్తమ లక్ష్యాన్ని సాధిస్తోందని గర్వపడేది. తృప్తిపడేది.

కాలగమనంలో మరో ఆరు సంవత్సరాలు దొర్లిపోయాయి. తొంభై శాతం మెదడు దెబ్బతినడం వల్ల నరేష్‌కు 'ఫిట్స్' ఎక్కువగా వచ్చేవి. శ్వాస పీల్చడం, ముఖ్యంగా చలికాలంలో చాలా కష్టమయ్యేది. అలా ఆరోగ్యం కూడా బాగా దెబ్బతిన్న నరేష్ ఒక రాత్రి.... కన్నుమూశాడు.

ఎవరికోసం తన జీవితాన్ని త్యాగం చేసిందో ఆ వ్యక్తి కూడా లేకపోవడంతో నీరజ ఒంటరి మనిషైనా, మానసిక వికలాంగుల సంక్షేమ కేంద్రంలోని అందరు అబ్బాయిలూ తన తమ్ముళ్ళే అనుకునే భావన తెచ్చుకుంది.... మెల్లగా మరో రెండు సంవత్సరాలు దొర్లడం, నీరజ ఆ సంక్షేమ కేంద్రానికి డైరెక్టరు కావడం జరిగింది.

ఒక రోజు నీరజను చూడడానికి ఎవరో వచ్చారని పి.ఎ. చెప్పడంతో వాళ్ళను లోపలికి రమ్మనమని చెప్పింది నీరజ. మరో రెండు నిమిషాలలో లోపలికి వచ్చిన వారిని చూసి ఆశ్చర్యపోయింది కూడా. వచ్చిన వాళ్ళు కూడా నీరజను ఆ స్థానంలో చూసి ఆశ్చర్యపోయారు. మరికొద్ది సేపట్లో ఇద్దరూ తేరుకున్నారు. జగదీశ్వరయ్య తన మనమరాలిని నీరజకు చూపించి వివరంగా ఆ పిల్ల గురించి చెప్పాడు. జగదీశ్వరయ్య కొడుకు, కోడలు మౌనంగా నిల్చున్నారు. వాళ్ళను కూడా కూర్చోమని చెప్పిన నీరజ జగదీశ్వరయ్య మనమరాలిని దగ్గరకు తీసుకుని లాలనగా తల నిమిరి, "ఈ పిల్ల గురించి బాధపడకండి. దీని బాధ్యత మాది. మేము చూసుకుంటాం. హాస్టల్‌లో అడ్మిట్ చేసినా సరే... లేక రోజూ పంపించినా సరే.!'' అని ఆ సంక్షేమ కేంద్రం నిబంధనలు వివరించింది.

బరువెక్కిన గుండెలతో అక్కడికి వచ్చిన వాళ్ళకు... నీరజ ఆప్యాయత... అనురాగం.... ఎంతో ఉపశమనం కలిగించడమే కాదు. అంతవరకు సమస్య అనుకున్న తన మనమరాలికి ఒక పరిష్కారం దొరికిందన్న తృప్తి కూడా కలిగింది.

చెట్టంత జగదీశ్వరయ్య... నీరజ కాళ్ళకు దణ్ణం పెడుతూ....

"తల్లీ! నువ్వు వయస్సులో చిన్నదానివైనా ఎంతో ఎత్తు ఎదిగి, దైవసమానురాలివైపోయావు... నన్నూ... మా వాళ్ళనూ క్షమించి ఈ బిడ్డకొక దారి చూపించమ్మా!" అన్నారు.

నీరజ ఆ బిడ్డను దగ్గరకు తీసుకుని, "మీరు ఈ బిడ్డను నాకు ఇచ్చేశారు. దీని గురించి మరిచిపోండి..." అంది.

Best Wishes for Navratri Festivals

ACCU-PRINTS, Inc.

20 S. White Horse Pike ▲ Centre Plaza ▲ Somerdale, N.J. 08083
(609) 627-2228 ▲ FAX (609) 627-7701
"Making good impressions"

Innovative Designs for
Arangetram Invitations
& Programs
Colorful Magazines, Brochures,